
www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
02 అక్టోబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక






## ప్రణాళికాబద్ధంగా కాలనీల అభివృద్ధి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నా మని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 3



## 9 వేల కోట్లతో అభివృద్ధి ఎక్కడ..?

- శేరిలింగంపల్లిలో అభివృద్ధి అంటే శిలాఫలకాలే నా
- మొండి శిల ఫలకాలు వందకు పైనే ఉన్నాయి


3



## కళ్లకు గంతలు కట్టుకొని ఆశావర్కర్స్ నిరసన

తమ డిమాండ్లను పట్టించుకోవాలని కళ్లకు గంతలు కట్టుకొని అంబేద్కర్ విగ్రహం ముందు నిలబడి ఆశావర్కర్స్ నిరసన తెలిపారు.ఆశావర్కర్ లు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారంకు 7వ రోజుకు చేరుకుంది. 7

కాంగ్రెస్ పార్టీ నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జెరిపెటి జైపాల్, ఎస్.సత్యనారాయణ, మారబోయిన రఘునాథ్ యాదవ్,లు పోటీకి రెడీ అయ్యారు.అయితే ఇక్కడ గత ఎన్నికల్లో టిడిపి,కాంగ్రెస్ పొత్తులో భాగంగా తెలుగుదేశం అభ్యర్థి ఆనంద్ ప్రసాద్ కు సీటు కేటాయించగా ఆ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు.అప్పటి నుండి కాంగ్రెస్ అధిష్టానంపై అసంతృప్తితో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మారబోయిన బిక్షపతి యాదవ్,ఆయన తనయుడు రవికుమార్ యాదవ్ బిజెపిలోకి చేరారు.




# అభ్యర్థి నేనే.. నాకే టికెట్

## ఆశావహుల అందరి నోట అదే మాట

### ధీమాతో జనంలోకి నాయకులు ఏది నమ్మాలో.. నమ్మకూడదో.. అంటున్న జనం శేరిలింగంపల్లిలో జోరుగా నేతల పర్యటనలు

**శేరిలింగంపల్లి - విశాల భారతి :** అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ బి, కాంగ్రెస్ బిజెపి, కాంగ్రెస్,ఇతర పార్టీల నుంచి టికెట్లు ఆశించే వారంతా బస్తీ బాట పట్టారు.ఎవరికి వారే తమకు తోచిన విధంగా జనంలో కలిసిపోతున్నారు. వారి కష్ట,నష్టాల్లో పాలుపంచుకుంటున్నారు. పండుగలైన,పబ్బాలైన, అనారోగ్యంలో ఉన్న... చావైనా.. బతుకైనా.. ఇలా ఎన్నెన్నో కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజలకు దగ్గరవుతున్నారు. సందర్భానుసారంగా ఆర్థిక సహాయాలు అందజేస్తున్నారు. టికెట్ నాకే వస్తుందంటూ చెప్పుకుంటూ తిరుగుతున్నారు.కొంతమంది అయితే తమ పేరును అధిష్ఠానం ఫైనల్ చేసిందని త్వరలోనే అధికారికంగా ప్రకటన వెలువడుతుందని పేర్కొంటున్నారు.ఏది నమ్మాలో..? ఏది నమ్మకూడదో..? తెలియక జనం మాత్రం విచిత్రంతో నోరెళ్ల బెడుతున్నారు.బీఆర్ఎస్, మినహా మిగతా పార్టీలన్నీ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.కాంగ్రెస్,బీజేపీ,పార్టీల నుంచి ఆశావహుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. మొత్తానికి అందరి నోట టికెట్ నాదే..! గెలుపు కూడా నాదే..!! అనే మాటలు ఎన్నికల క్షేత్రంలో నిలిచే ..మిగతా |2| లో



## పీర్జాదిగూడ మున్సిపాలిటీ ఆదర్శం

- స్వచ్ఛతలో ప్రజల భాగస్వామ్యం అభినందనీయం.
- తడి, పొడి చెత్తను ఇంటి వద్దనే 100శాతం వేరు చేస్తున్న నగరం పీర్జాదిగూడ
- పీర్జాదిగూడలో నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవా'లో పాల్గొన్న... మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ ఫమేలా సత్పతి
- మేయర్ జక్క వెంకట్ రెడ్డి..

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శవంతంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పీర్జాదిగూడలో ప్రజల భాగస్వామ్యంతో 100 శాతం చెత్త సేకరణ చేస్తుండటం అభినందనీయం అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పీర్జాదిగూడ ..మిగతా |2| లో



## కాంగ్రెస్ పార్టీలోనే యువతకు గౌరవం

### కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్

### బీఆర్ఎస్, బీజేపిల నుంచి కాంగ్రెస్ పార్టీలో యువకుల చేరిక

పటాన్ చెరువిశాలభారతి : కాంగ్రెస్ పార్టీలోనే యువతకు గుర్తింపు గౌరవం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లిలో జనరల్ సెక్రటరీ రమేష్ ఆధ్వర్యంలో కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి 25 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువాలు కప్పి యువకులను కాట శ్రీనివాస్ గౌడ్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని ..మిగతా |2| లో

vishalabharathi
Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
02
సోమవారం, 02 అక్టోబర్ 2023
హైదరాబాద్



# పీర్జాదిగూడ మున్సిపాలిటీ ఆదర్శం

- **స్వచ్ఛతలో ప్రజల భాగస్వామ్యం అభినందనీయం.**
- **తడి, పొడి చెత్తను ఇంటి వద్దనే 100శాతం వేరు చేస్తున్న నగరం పీర్జాదిగూడ**
- **ఇతర మున్సిపాలిటీలు రోల్ మోడల్ గా తీసుకోవాలి**
- **పీర్జాదిగూడలో నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవా'లో పాల్గొన్న... మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ ఫమేలా సత్పతి**
- **మేయర్ జక్క వెంకట్ రెడ్డి..**

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శవంతంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పీర్జాదిగూడ లో ప్రజల భాగస్వామ్యంతో 100 శాతం చెత్త సేకరణ చేస్తుండటం అభినందనీయం అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మేడిపల్లి చెరువు వద్ద ఉదయం 10 గంటలకు 'స్వచ్ఛతా హీ సేవా' (ఏక్ తారీక్ఏక్ గంట ఏక్ సాత్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీడీఎంఏ పమేలా సత్పతి మాట్లాడుతూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటి సారిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ కు రావడం జరిగిందని తెలిపారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో తడి, పొడి చెత్త సేకరణ 100 శాతం జరుగుతుండటం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేరు చేస్తుండటం మంచి పరిణామం అన్నారు. స్వచ్ఛ కార్మికుల శ్రమను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు.

**పీర్జాదిగూడ రోల్ మోడల్...**

మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమిషనర్ నమ్య, కార్పోరేటర్లు, అధికారులతో కలిసి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నిర్మించిన సమీకృత వ్యర్థ పదార్థాల శుద్ధీకరణ పార్కు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పార్కు ను, సమీకృత వైకుంఠదామంను పమేలా సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణంగా చెత్త నిర్వహణ మున్సిపాలిటీలకు ఒక సవాల్ అన్నారు. కానీ చెత్త నిర్వహణలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ సక్సెస్ అయ్యిందన్నారు. ముఖ్యంగా తడి, పొడి చెత్తను ఇండ్ల వద్దనే వేరు చేసి సేకరించడంతో పాటు సేకరించిన చెత్తను తడి చెత్త నుండి సేంద్రీయ ఎరువును, పొడి చెత్తను రీసైక్లింగ్ ద్వారా పునర్వినియోగిస్తుండటం గొప్ప విషయం అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన బ్రికెట్, స్క్వీజింగ్ మిషన్ల విధానంను రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలు కూడా అనుసరించాలని ఆమె పిలుపునిచ్చారు. అదేవిధంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను మేయర్ జక్క వెంకట్ రెడ్డి సీడీఎంఏ పమేలా సత్పతికి వివరించారు.

ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బచ్చ రాజు,మద్ది యుగేందర్ రెడ్డి,కౌడే పోచయ్య, ఏంపల్ల అనంత రెడ్డి,దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు చెరుకు పెంటయ్య,బండారి రవీందర్, బండి సతీష్ గౌడ్, ఏనుగు మనోరంజన్ రెడ్డి,రఘు వర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, నిర్మల,ప్రభు,మున్సిపల్ అధికారులు, ITC Wow స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ROశ్రీనివాస్ రెడ్డి, ఏ ఈ బిక్షపతి, ఎన్విరార్నమెంట్ ఇంజనీర్ మురళి, ప్రజలు పాల్గొన్నారు.






# అభ్యర్థి నేనే.. నాకే టికెట్




**మొదటిపేజీ తరువాయి**

బలంగా వినిపిస్తోంది.నిన్నటి నిరాశ రేపటి ఆశ" అనే సూక్తి శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని ప్రధాన పార్టీల నేతలకు అచ్చుగుద్దినట్టు సరిపోతుంది.దగ్గర పడుతున్న అసెంబ్లీ ఎన్నికల కాలానికి అనుగుణంగా వివిధ పార్టీల నుంచి టికెట్లు ఆశించే వారంతా ఇప్పటికే బస్తీల బాట పట్టారు.ఎవరికి వారే తమకు తోచిన రీతిలో జనంతో అనేకమవుతున్నారు.ప్రధానం గా కాంగ్రెస్,బీజేపీ,టీడీపీ, తదితర పార్టీల నేతలు పోటీ చేసేందుకు ఎక్కువ ఆసక్తి గా ఉన్నారు.ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం తమ అభ్యర్థిగా అరికెపూడి గాంధీ పేరును ప్రకటించగా కాంగ్రెస్,బిజెపి,టిడిపి,నుంచి మాత్రం అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.అయితే మిగతా పార్టీల అభ్యర్థుల పేర్ల ప్రకటనపై ఆయా పార్టీల అధిష్టానాలు కసరత్తులు చేస్తున్నారు.అయితే ఇంతలోనే టికెట్లు ఆశించే వారు మాత్రం తమకే టికెట్ వస్తుందంటూ చెప్పుకుంటూ ప్రచారాల్లోని మగ్నమ య్యారు. కొంతమంది అయితే ఏకంగా తమ పేరును అధిష్టానం ఫైనల్ చేసిందని,ఈ మేరకు త్వరలోనే అధికారికంగా ప్రకటన వెలువడుతుందని పేర్కొంటూ గల్లాలు ఎగరేసి ధీమాతో ప్రచార పర్వానికి తెరలేపారు. ఈ పరిణామాలన్నీ గమనిస్తున్న జనం మాత్రం విచిత్రంతో నోరెళ్లబెడుతున్నారు.ఈ విషయంలో ఏది నమ్మాలో..? ఏది నమ్మకూడదో..? అంటూ నాయకుల తీరుపై బహిరంగంగానే పెదవి విరుస్తున్నారు.శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రధానంగా ఆశావహుల సంఖ్య కాంగ్రెస్ పార్టీలోనే ఎక్కువగా ఉందని చెప్పక తప్పదు. తామేమి తక్కువ తీసిపో లేదన్నట్లు బీజేపీ పార్టీ నుంచి గజ్జల యోగానంద్,మొవ్వా సత్యనారాయణ, రవి కుమార్ యాదవ్ లు పోటీ పడుతున్నారు.కాగా ఆశావహులలో ఇప్పటికే కొంతమంది అన్ని డివిజన్ లలో పర్యటించగా,మరికొందరు మాత్రం ఇటీవల కాలంగా మేల్కొంటు బస్తీ బాట పట్టారు.

ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జెరిపెటి జైపాల్, ఎస్. సత్యనారాయణ, మారబోయిన రఘునాథ్ యాదవ్,లు పోటీకి రెడీ అయ్యారు. అయితే ఇక్కడ గత ఎన్నికల్లో టిడిపి,కాంగ్రెస్ పొత్తులో భాగంగా తెలుగుదేశం అభ్యర్థి ఆనంద్ ప్రసాద్ కు సీటు కేటాయించగా ఆ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు.అప్పటి నుండి కాంగ్రెస్ అధిష్టానంపై అసంతృప్తితో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మారబోయిన బిక్షపతి యాదవ్,ఆయన తనయుడు రవికుమార్ యాదవ్ బిజెపిలోకి చేరారు. నాటి నుంచి సందయ్య మెమోరియల్ ట్రస్ట్,బిజెపి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ తన కుమారుడు రవి కుమార్ యాదవ్ కు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిపేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో పలు దాఫాలు పర్యటనలు చేసి తన కుమారుడివి ఆశీర్వదించాలని ప్రచారం చేశారు. ఇదిలా ఉండగా ఇదే నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి,ప్రత్యర్థి అరికెపూడి గాంధీ చేతిలో ఓటమిపాలైన ప్రముఖ వ్యాపారవేత్త గజ్జల యోగా నంద్ సైతం నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలపై పర్యటిస్తూ ప్రజలకు చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు.మరొకసారి బిజెపి అధిష్టానం తనకే టికెట్ కేటాయిస్తుందని ధీమాలో ఉన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా బిజెపి అధినాయకత్వం తన పేరునే ఖరారు చేస్తుందని విశ్వసిస్తూ పర్యటనలు ప్రారంభించారు.వీరితోపాటు మరి కొంతమంది స్థానికులు, స్థానికేతరులు సైతం టిక్కెట్టు రేసులో ఉన్నారు.వీరి పరిస్థితి ఇలా ఉంటే ఇటీవలే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ వెలుగులోకి వచ్చారు.2009లో ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు.ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీలో చేరి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా పార్టీకి సేవలందించారు.ఈ క్రమంలో శేరిలింగంపల్లి నుంచి బిఆర్ఎస్ టికెట్ ఆశిస్తూ బరిలో ఉన్నానని ప్రకటించారు. మియాపూర్ లో కార్యాలయం ఏర్పాటు చేసి ఆ పార్టీలోని ఉద్యమకారులు,ముఖ్య నాయకులను కలుపుకొని పలు కార్యక్రమాలు చేస్తూ తరచూ వార్తల్లో నిలుస్తూ వచ్చారు. కాగా ఇటీవల సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ అభ్యర్థుల మొదటి లిస్టులో ప్రస్తుత ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేరును పార్టీ అభ్యర్థిగా ఖరారు చేసింది. దీంతో బండి రమేష్ టికెట్ కోసం చేసిన ప్రయత్నం ఫలించ లేకపోయింది.దీంతో తన భవితవ్యంపై అధిష్టానంతో తేల్చుకుంటానని పలుమార్లు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.అయితే తుమ్మల నాగేశ్వరావు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బండి రమేష్ తుమ్మల ద్వారా కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం తన వంతు ప్రయత్నం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మొత్తానికి అందరి నోట టికెట్ నాదే...! గెలుపు కూడా నాదే...!! అనే మాటలు ఆశావహుల నుంచి వినిపిస్తున్నాయి. శేరిలింగంపల్లిలోని ప్రధాన పార్టీల నాయకులు ఆశలు నెరవేరుతాయా లేదా..ఎవరిని టికెట్ వరిస్తుందో ,ఎవరి భవితవ్యం ఎలా ఉంటుందో ఇంకా కొన్ని రోజుల్లో తేలునుంది.

# కాంగ్రెస్ పార్టీలోనే యువతకు గౌరవం

- **కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్**
- **బీఆర్ఎస్, బీజేపిల నుంచి కాంగ్రెస్ పార్టీలో యువకుల చేరిక**



**పటాన్ చెరువిశాలభారతి :** కాంగ్రెస్ పార్టీలోనే యువతకు గుర్తింపు గౌరవం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లిలో జనరల్ సెక్రటరీ రమేష్ ఆధ్వర్యంలో కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి 25 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువాలు కప్పి యువకులను కాట శ్రీనివాస్ గౌడ్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించాయని విమర్శించారు. ప్రజలు మార్పు కోరుతున్నారని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ సి. ప్రభాకర్, ఎస్. ఆంజనేయులు, శ్రీనివాస్, గోపాల్, మల్లయ్య, శంకర్, ఆంజనేయులు, దిలీప్, నితిన్, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.








# 9 వేల కోట్లతో అభివృద్ధి ఎక్కడ..?

- శేరిలింగంపల్లిలో అభివృద్ధి అంటే శిలాఫలకాలే నా
- మొండి శిల ఫలకాలు వందకు పైనే ఉన్నాయి
- 9 ఏళ్లయిన కానరాని అభివృద్ధి
- చందానగర్ పార్క్ అభివృద్ధి కోసం రూ. 2 కోట్లతో శిలాఫలకాలు ఏర్పాటు
- మూడేళ్లయిన ముందుకు సాగని పనులు
- చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే గాంధీకి చిత్తశుద్ధి లేదని బిజెపి నాయకురాలు, చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బనవతారెడ్డి అన్నారు. ఆదివారం చందానగర్ డివిజన్ లోని పార్కు వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఆమె సందర్శించి నీటితో శుద్ధి చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చందానగర్ లో పార్కు అభివృద్ధి కోసం గత మూడు సంవత్సరాల క్రితం రూ.2 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గాంధీ, స్థానిక కార్పొరేటర్, నాయకులు పెద్ద ఎత్తున హాజరై శిలాఫలకం ఏర్పాటు చేసి గాలికి వదిలేసారని విమర్శించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇలాంటి 100 శిలాఫలకాలు ఉన్నాయని ఆమె దుయ్యబట్టారు.మాట్లాడితే శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం దాదాపు తొమ్మిది వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకునే ఎమ్మెల్యేకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఎక్కడ అభివృద్ధి చేశారో నిరూపించాలన్నారు. చందానగర్ పార్క్ అభివృద్ధి చేసి ఉంటే ఎక్కడ జరిగిందో చూపించాలని సవాల్ విసిరారు.కేవలం మాటలకే పరిమితమైన ఎమ్మెల్యే గాంధీకి రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రరావు,వనం శ్రీనివాస్,గౌస్,రాధిక రమణకుమారి,అనంతరెడ్డి, సుబ్బయ్య,శివకుమార్,సాయి, వెంకటేశ్వరరావు,సునీత ఉన్నారు.



# ప్రణాళికాబద్ధంగా కాలనీల అభివృద్ధికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు(అమీన్ పూర్)విశాలభారతి:** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు సాయిరాం నగర్ కాలనీ ఫేస్ 2 కాలనీ ముఖ ద్వారాన్ని ఆదివారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కృష్ణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తాం

**ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో రూ.25 లక్షల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే పార్క్ సుందరికరణ అభివృద్ధి, ప్రహరి గోడ నిర్మాణం పనులకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్ని రకాల మౌలిక వస్తువులు కల్పించేందుకు ఎల్లవేళలా ముందుంటానని తెలిపారు. పార్క్ అభివృద్ధితో స్థానికులకు,వాకింగ్ చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పార్క్ అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టి,ప్రహరి గోడ నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, పార్క్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి సంరక్షిస్తామని పేర్కొన్నారు, పార్క్ లో విరివిగా మొక్కలు నాటి పార్కులను సంరక్షించే బాధ్యత ప్రతి తీసుకోవాలని కోరారు.నియోజకవర్గంలో మరిన్ని కాలనీ లలో పార్క్ లను ఏర్పాటు చేసి, ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించే దిశగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.





# కాంట్రాక్టు ఉద్యోగుల స్వచ్ఛతాహి

**ఓయూ,విశాలభారతి:** ఓయూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఇస్లావత్ వెంకన్న ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ వెంకన్న మాట్లాడుతూ.ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు అక్టోబర్ 1 న ఏ తారీఖ్ ఏ ఘంటా శ్రమదానం ప్రతి భారతీయ పౌరులు ఒకగంట పాటునా తనవిధిగా పాటించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్లాలని పరిసరాలు శుభ్రంగా ఉంచాలని 100 సంవత్సరాలు చరిత్ర గల ఓయూ క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్ది UNESCO గుర్తించేలా కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ పీజీ స్టూడెంట్స్ ఎల్ ఎల్ యం స్టూడెంట్స్ ఓయూ ఆర్ట్స్ కాలేజీ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లైబ్రరీ ఓయూ వరకు ఉత్సాహంగా పాల్గొని ప్లాస్టిక్ కవర్స్ మరియు ప్లాస్టిక్ బాటిల్స్ ఏరివేశారు. ఈ కార్యక్రమంలో బి. భాస్కర్, బి. వీరబాబు, రవి నాయక్, రమేష్ నాయక్, వెంకటేష్,బి. శంకర్, సురేష్ పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

**ఉప్పలపాటి శ్రీకాంత్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మియాపూర్ డివిజన్ పరిధిలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని ఏఎస్ రాజు నగర్, మహోదయ ఎన్క్లేవ్ లలో వరదనీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించేందుకు కాలనీవాసులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ముంపునకు గురైన కాలనీ దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు కాకుండా వరద నీటి కాలువ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో డివిజన్లోని వరదనీటి కాలువ నిర్మాణాలు,అలాగే అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే గాంధీ సహకారంతో డివిజన్లో నెలకొన్న సమస్యలు అన్నిటికీ తొలి పరిష్కరిస్తానని తెలిపారు.



# కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ కు సన్మానం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ ను ఆ పార్టీ సీనియర్ నాయకుడు బాబు మోహన్ మల్లేష్ ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ గా నియమితులైనందుకు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదాపూర్ డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ,సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ స్థానికుల అభిమానాన్ని చురగొన్న నాయకుడు జగదీశ్వర్ గౌడ్ అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదయ్య తదితరులు ఉన్నారు.







# సమాన అభివృద్ధి, అందరికీ సంక్షేమం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు (రామచంద్రాపురం )విశాలభారతి** పటాన్ చెరు నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలను సమాన అభివృద్ధి చేయడంతో పాటు అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీలో రెండు కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు, అంతర్గత మురుగునీటి కాలువలు, 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని



ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తున్నన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.

**ఇంటి ఆడపడుచులా ఆదరిస్తున్నారు..**
**రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్**

డివిజన్ పరిధిలోని కాలనీవాసులు తనకు ఇంటి ఆడపడుచులా ఆదరిస్తున్నారని రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ అన్నారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సహకారంతో కాలనీలను ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయడంతో పాటు ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. గెలిపించిన ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి మరోసారి ఆశీర్వదించాలని కార్పొరేటర్ పుష్ప నగేష్ కోరారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కుమార్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, రవి కిరణ్ గౌడ్, అప్పల భాస్కర్, ప్రీతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





# మహారాష్ట్రలో గణనాథులను దర్శించుకున్న యువ నాయకుడు ప్రవీణ్ రెడ్డి

**బాలీవుడ్ నటుడు సోనుసూద్ తో కలిసి ప్రత్యేక పూజలు**

**జిన్నారం, విశాల భారతి:** బొల్లారం బిఆర్ఎస్ యువ నాయకుడు వి. ప్రవీణ్ రెడ్డి ఆదివారం నాడు మహారాష్ట్రలో గణనాథులను దర్శించుకున్నారు. బాలీవుడ్ నటుడు, స్వచ్ఛంద సేవకుడు సోను సూద్ తో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. లాతూరు జిల్లా నిలంగాల ఎమ్మెల్యే సంబాజీ దిలీప్ రావు పాటిల్ నిలంగ కారే స్వగృహంలో ఏర్పాటు చేసిన గణనాథుని పూజల్లో పాల్గొని ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సోను సూద్ ని, ప్రవీణ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్రలోని గణనాథుల పూజల్లో పాల్గొనడం, స్వచ్ఛంద సేవకుడు కలిసి దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# శిల్పారామంలో హ్యాండీక్రాఫ్ ఉత్సవ్ మేళా

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ మేళా లో హస్తకళా ఉత్పత్తులు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అద్దాల సంచులు,బట్టలు,చీరలు, కాచ్వర్క్ చేసిన చీరలు,డ్రెస్ మెటీరియల్స్,చెక్కతో తయారు చేసిన గృహాలంకారాలు,మడ్ మిర్రర్ వర్క్,పటోళ్ల చీరలు, తంగళియ చీరలు,చున్నీలు, బ్లాక్ ప్రింటింగ్ మెటీరియల్స్ సందర్శకులకు పది రోజుల పాటు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా గుజరాత్ కు చెందిన జానపద నృత్యాలు కాచి గోడి, పప్పెట్ షో,రాస్ గర్భ నృత్యాలు ఎంతగానో అలరించాయి.కందుల కూచిపూడి నాట్యాలయం గురువర్యులు రవి శిష్య బృందం కూచిపూడి ప్రదర్శన ఆద్యంతం అలరించింది.







# స్వచ్ఛత హీ సేవ

**కార్యక్రమంలో కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి.**

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో "స్వచ్ఛత హీ సేవ" (ఏక్ తారీక్. ఏక్ దిన్. ఏక్ సాత్ ) కార్యక్రమంలో భాగంగా 25వ డివిజన్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మరియు డివిజన్ పరిసరాలలో ఉదయం 10 గంటలకు ఒక గంట పాటు పరిశుభ్రత కోసం శ్రమదానం చేద్దాం, మన పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకుందాం కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులతో పాటు డివిజన్ నాయకులు, మరియు కాలనీవాసులతో పాల్గొని పరిసరాలను శుభ్రం చేసిన స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి .మున్సిపల్ కమిషనర్ ఇస్లావత్ నమ్య గారు,DE శ్రీనివాస్ ,SI శ్రీనివాస్ రెడ్డి,డివిజన్ నాయకులు జావిద్ ఖాన్,రాజేశ్వరి,లక్ష్మి,అనురాధ,వాణి,శివరాజు,తిరుమలేష్,మల్లారెడ్డి,వెంకటచారి,రవి,నాని విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఎన్సీసి క్యాడేట్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ ఉత్సవాల్లో భాగంగా ఓయూలో ల్యాండ్ స్కేప్ చెరువులో ఉన్న వ్యర్థాలు అన్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్సీసీ కో ఆర్డినేటర్ డా.సుమన్ విద్యార్థులు పాల్గొన్నారు.



# మీలాద్ఉన్నబి వేడుకల్లో పాల్గొన్న చంద్రారెడ్డి

**జిన్నారం, విశాల భారతి:** మిలాద్ ఉన్ నబి వేడుకల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులు వేడుకల్లో భాగంగా ఆదివారం నాడు భారీ ర్యాలీ నిర్వహించారు. నాయకులు చంద్రారెడ్డిని, మున్సిపల్ వైస్ చైర్మన్ అంతి రెడ్డి గారి అనిల్ కుమార్ రెడ్డిని ఘనంగా ముస్లిం సోదరులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ మునీర్, నాయకులు ఖదీర్, అస్లాం, అజాం, అమీర్, సలీం పాల్గొన్నారు.



అల్వాల్ వెంకటాపురం 135 డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ ఇంద్రానగర్ ప్రాంతంలో ఇద్ మూలాదిన్ నబీ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ భర్త అనిల్ కిషోర్ పాల్గొని ప్రత్యేక నమాజ్ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో మోసిన్,షరీఫ్,ఫయాజ్,జామ హేందర్, ప్రభాకర్, రామకృష్ణ, సంతోష్. రవి. అశోక్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ ఆధ్వర్యంలో షామీర్పేట్ పెద్ద చెరువులో శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ ఫోర్స్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా హకీంపేట 99 బెటాలియన్ ఆర్ ఏ ఎఫ్ జవాన్లు మజీద్పూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణను శుభ్రం చేసి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సిఓ కమాండెంట్ విజయ్ కుమార్ వర్మ, సెకండ్డెంట్ కమాండెంట్ ఆదిత్య మిశ్రా, డిప్యూటీ కమాండెంట్ ప్రవీణ్ కుమార్ రావత్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, ఆర్ ఏ ఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.



స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మజీద్పూర్ సర్పంచ్ సరసం మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైకుంఠధామం వద్ద చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ కుమార్, వార్డు నెంబర్ నర్మద, డ్వాక్రా సంఘం మహిళా అధ్యక్షురాలు నవనీత, కళ్యాణి, శ్రీశైలం, బిక్షపతి, వీరేశం, రాజు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరికలు



## రేవంత్ సమక్షంలో హస్తం గూటికి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఎంపీటీసిలు,మాజీ వార్డ్ సభ్యుడు,పలువురు నేతలు.



**బోడుప్పల్,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని టీ.పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నాడు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధి,బోడుప్పల్ కార్పొరేషన్ కు చెందిన పలువురు మాజీ ఎంపీటీసీలు,వార్డు సభ్యులు, నేతలు టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త తోటకూర వజ్రెష్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,నేతృత్వంలో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా పై విధంగా వాక్యానించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మరో తొంబై రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దాని కోసం ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాడాని ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డ్ సభ్యుడు సీనియర్ నాయకుడు బొమ్మకు రమేష్, మాజీ ఎంపీటీసీలు దేవరకొండ వీరాచారీ,తోటకూర అశోక్ యాదవ్,టీడీపీ 1వార్డ్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రసాల కుమార్ యాదవ్,3 వార్డ్ ఇండిపెండెంట్ కంటెస్టెంట్ కార్పొరేటర్ దుదేళ్ల రాజు ముదిరాజ్, యువ నాయకుడు పులకండ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్, మేడ్చల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త సుశాంత్ గౌడ్, కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్,బొమ్మకు కళ్యాణ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధానా కార్యదర్శులు కొత్త ప్రభాకర్ గౌడ్, విశ్వం గుప్త, సీనియర్ నాయకులు బాలరాజ్ గౌడ్, రాపోలు శంకరయ్య,పోగుల వీరారెడ్డి,సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కుర్రి శివ శంకర్,పోగుల దిలీప్ రెడ్డి, తోటకూర రాజు యాదవ్, హరినాథ్ రెడ్డి,సింగిరెడ్డి రాజు రెడ్డి,కందుకూరి నవీన్, మైసగాళ్ల రాజు,చీరాల జంగయ్య,సాయి, తదితరులు పాల్గొన్నారు



# బీఆర్ఎస్ కు ప్రజల్లో ఆదరణ పెరుగుతోంది

### డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

**ఓయూ,విశాలభారతి:** సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ లోకి భారీగా చేరికలు అని ప్రజల్లో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకత్వం పట్ల ఆదరణ నానాటికీ పెరుగుతోందని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు.అడ్డగుట్ట కు చెందిన వివిధ భాజపా తో పాటు వివిధ పార్టీల నేతలు బలదేవ్ రాజ్, పీ బలరాజ్, శివ కుమార్, నరసింహ, కుమార్, స్వామి, రాజు, బాబు లతో పాటు వడ్డెర సంఘాల నేతలు ఆదివారం సితాఫలమండీ లో డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఆద్వర్యంలో బీ ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. వారికి పార్టీ ఖండువాలు కప్పి పద్మారావు గౌడ్ సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ఉద్యమ నాయకుడిగా వ్యవహరించిన రోజు నుంచే సీ ఎం కెసిఆర్ కు ప్రజా సంక్షేమం పట్ల పూర్తి ఆలోచన ఉందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలనను సాగిస్తూ రాష్ట్రాన్ని ఆయన పురోగతి పథంలో నడుపుతున్నారని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని తాము కంచు కోటగా మార్చమని, అన్ని వర్గాలను నిత్యం ఆదుకుంటున్నామని తెలిపారు.తమ పట్ల విశ్వాసంతో వచ్చే వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.కార్పొరేటర్ లు లింగాని ప్రసన్న లక్ష్మి, సామల హేమ, కంది శైలజ, నేతలు కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, కరాటే రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 150 మంది బీ ఆర్ ఎస్ లోకి చేరారు.

# ఓయూ సోషల్ సైన్సు డీన్ గా ప్రో.అర్జున్ రావు కుతడి



**ఓయూ,విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓయూ చరిత్రశాఖ సీనియర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి ఓయు ఆర్ట్స్ కళాశాల సోషల్ సైన్సు డీన్ గా నియమితులయ్యారు. శనివారం ఆయన ఓయూ వీసీ ప్రొ. రవీందర్ చేతుల మీదుగా ఆడర్ కాపీ అందుకు న్నారు. అర్జున్ రావు 1997లో అసిస్టెంట్ ప్రొఫెసర్గా సికింద్రాబాద్ పీజీ కళాశాల నుంచి ప్రస్థానం ప్రారంభించి జనరల్ వార్డెన్, మెస్ వార్డెన్, అకాడమిక్ ఆడిట్ సెల్ కోఆర్డినేటర్, సీడీసీ కోఆర్డినేటర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, గెస్ట్ హౌస్ డెరైక్టర్, సీడీసీ డైరెక్టర్ గా పలు యూజీసీ, న్యాక్ కమిటీల్లో మెంబర్, దేశంలో పలు యూనివర్సిటీల్లో బీఓఎస్ మెంబర్ సేవలు అందించారు. 10 దేశాల్లో ప్రసంగించారు. ఓయూలో సౌత్ ఇండియా హిస్టరీ కాంగ్రెస్ ను విజయవంతంగా నడిపించి, ఇటీవలే మద్రాస్ లో జరిగిన సౌత్ ఇండియా హిస్టరీ కాంగ్రెస్లో తన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని సత్తా చాటారు. చరిత్రశాఖ హెడ్ ఆరేండ్లపాటు సుదీర్ఘ కాలం పని చేసి చరిత్ర సృష్టించారు.ప్రస్తుతం అయిన సికింద్రాబాద్ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ గా, చరిత్ర శాఖ బి ఓ ఎస్ గా పని చేసున్నారు. ట్రైబల్ సామాజిక వర్గానికి చెందిన అయిన డీన్ కావడం విశేషం. ఆయనకు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.





# ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

- **విశ్వకర్మల అభివృద్ధికి కృషి చేస్తా**
- **మంత్రి సిహెచ్. మల్లారెడ్డి**

**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ కమిటీ కూరెళ్ళ లక్ష్మీనారాయణ చారి, సిరిపురం సర్వేశ్వర చారి, కాందోజు వెంకటాచారి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక ఉపాధి నైపుణ్యత శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవంలో పాల్గొని విశ్వకర్మ భగవానునికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాద స్వీకరించారు. విశ్వానికి సృష్టికర్త అయిన విశ్వకర్మ భగవాన్ ని వంశవృక్షమైన మనుబ్రహ్మ,మయబ్రహ్మ,త్వష్టబ్రహ్మ,శిల్పి, విశ్వజ్ఞబ్రహ్మలచే, ఐదు జాతులు విశ్వానికి మూలమని, వీరు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని, వీరు కుల వృత్తులపై ఆధారపడి జీవించే కులాలని,విశ్వకర్మల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మేడిపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ పక్కన రూము నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో కుల బాంధవులు మాజీ బీసీ కమిషనర్ సభ్యులు ఆచారి, పీర్జాదిగూడ బోడుప్పల్ జంట కార్పొరేషన్ల మేయర్లు జక్కా వెంకట్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి, మంద సంజీవరెడ్డి, కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు. గ్రంధాలయ సంస్థ చైర్మన్, పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ.

పరంజ్యోతి స్వరూపుడు విశ్వకర్మ భగవాన్ ఐదు ముఖాలైన మను మయా, త్వష్ఠ, శిల్పి, విశ్వజ్ఞ విశ్వానికి మూలం అని వారు కష్టచేసి జీవనం సాగించే కులాలని వీరితో తను ఆత్మీయ అనుబంధం కలిగి ఉండడం ఎంతో ఆనందం అని, విశ్వకర్మల భవనానికి తన వంతుగా వేయి గజాల స్థలాన్ని కేటాయించడానికి ప్రయత్నిస్తానని అన్నారు. శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవానికి వచ్చిన భక్తులందరికీ ఎలాంటి లోటు రాకుండా అన్నప్రసాదాలను ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్, పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి సమకూర్చారు.



# కుంట్లూర్‌లో గణనాథుడికి క్యామ మల్లేశ్ పూజలు

**ఘనంగా సన్మానించిన**
**'రాకింగ్ యూత్' సభ్యులు**

**పెద్ద అంబర్‌పేట, విశాల భారతి:** పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ.. కుంట్లూరు గ్రామంలోని 22 వ వార్డులో 'రాకింగ్‌యూత్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ఆదివారం బీఆర్ఎస్‌రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాకింగ్‌యూత్ సభ్యులు మల్లేశ్‌కు ఘనంగా స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించారు. అనంతరం మల్లేశ్‌యువకులతో వార్డు, మున్సిపాలిటీలోని అభివృద్ధి, పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్‌ప్రభుత్వం ఏర్పడాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంట్లూరు మాజీ సర్పంచ్ కళ్లెం ప్రభాకర్ రెడ్డి, మాజీ పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ అధ్యక్షుడు ఈదమల్ల బలరాం, స్థానిక కౌన్సిలర్‌హరిశంకర్, మాడుగుల వెంకటేశ్‌గౌడ్ , జోర్క రాము, బండ్యాల రాజేందర్, పిట్టల క్రిష్ణ, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బహుజనులు అందరూ ఏకం కావాలి

- **ప్రత్యేక గుర్తింపు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదు**
- **ముదిరాజులు రాజకీయ ప్రవేశం చేయాలి**



**అల్వాల్,విశాలభారతి:** ముదిరాజులంత ఏకతాటి పైకి వచ్చి పోరాడాడితేనే హక్కులు సాధించవచ్చని ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇంచార్జి రాంపే చంద్రమౌళి ముదిరాజ్, పేర్కొన్నారు. రాష్టంలో 60 లక్షలకు పైగా జనాభా ఉన్న ముదిరాజులు అన్ని రంగాలల్లో వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్, అసెంబ్లీ చట్టసభలల్లో పాత్ర లేనందున వెనుకబాటుకు నెట్టివేయబడామని పేర్కొన్నారు. ఐక్య పోరాటాల ద్వారానే హక్కులు సాధ్యమని అన్నారు. ఆనంతరం ముదిరాజ్ మహాసభ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మచ్చబొల్లారం 133వ డివిజన్ అధ్యక్షులుగా పి.దశరథ్ ముదిరాజ్. ప్రధాన కార్యదర్శిగా,తెలుగు నరేష్ ముదిరాజ్. ఆల్వాల్ 134వ డివిజన్ అధ్యక్షులుగా నాయికుడి దేవేందర్ ముదిరాజ్. ప్రధాన కార్యదర్శిగా: కె. శ్రీనివాస్ ముదిరాజ్. వెంకటా పురం 135వ డివిజన్ అధ్యక్షులుగా: దొడ్డి నర్సింహా ముదిరాజ్. ప్రధాన కార్యదర్శిగా: గరివేణి చెన్నప్ప ముదిరాజ్ లతో పాటు మిగతా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికైన డివిజన్ ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు కమిటీ సభ్యులకు నియామక పత్రాలను నియోజకవర్గ ఇంచార్జి రాంపే చంద్రమౌళి ముదిరాజ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి ముదిరాజ్, మండల అధ్యక్ష కార్యదర్శులు యాట మల్లేష్ ముదిరాజ్ కంపిలి కురుమూర్తి ముదిరాజ్. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కంపిలి కురుమూర్తి ముదిరాజ్, శ్రీమతి గడ్డి గోపుల జ్యోతి, కవిత, నాయకులు అశోక్, శంకర్, దండు ప్రసాద్, పి.శ్రీను, గంగాధర్, దేవేందర్, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు,

# 2,25,000 వేలు పలికిన మహాగణపతి నగర్ కాలనీ గణనాథున్ లడ్డు



- **లడ్డుని కైవసం చేసుకున్న భక్తులు అనంతుల ఉమా రెడ్డి స్వప్న దంపతులలు**
- **శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్**

**మేడిపల్లి,విశాలభారతి:** బోడుప్పల్ కార్పొరేషన్ మూడో డివిజన్ మహాగణపతి నగర్ కాలనీలో కొలువైన గణనాథుని లడ్డు 2,25000 వేలు పలికింది. కాలనీకి చెందిన అనంతుల ఉమా రెడ్డి, స్వప్న, దంపతులు వేలంపాటలో గణనాథుని లడ్డు ప్రసాదాన్ని సొంతం చేసుకోగా ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్త చందర్ గౌడ్ పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాలనీలో గణనాథునికి అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహించిన భక్తులకు శుభాకాంక్షలు అని, వేలంపాటలో లడ్డుని, నాధుని కండువాని కైవసం చేసుకున్న భక్తులకు శుభాకాంక్షలు అని అన్నారు. ప్రతి పండుగను ఆనందోత్సవాలతో, ఐకమత్యంతో జరుపుకోవాలని సూచించారు. గణనాథ ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన కాలనీ ప్రధాన కార్యదర్శి కూరెళ్ల నరసింహ గౌడ్ అభినందించారు. కార్యక్రమంలో భక్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సామాజిక వర్గంలో రాజకీయ చైతన్య నింపాలి: ఆర్ కృష్ణయ్య



**ముషీరాబాద్,విశాల భారతి:** రాష్ట్రవ్యాప్తంగా బీసీ చైతన్య సదస్సులు నిర్వహించి బీసీ సామాజిక వర్గంలో రాజకీయ చైతన్యం నింపాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య సూచించారు. బీసీలకు కావాల్సింది పథకాలు కాదని రాజ్యాధికారంలో వాటా కావాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం విద్యానగర్ బిసి భవన్ లో బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆర్ కృష్ణయ్య హాజరై శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం బర్కా కృష్ణ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీక్షిస్తున్న తరుణంలో అన్ని రాజకీయ పార్టీలు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీల ఓట్లతో అధికారంలోకి రావాలని చూస్తున్నాయని సీట్లలో అన్యాయం జరిగితే అన్ని రాజకీయ పార్టీల ప్రధాన కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజా ఆకర్ష పథకాలు ప్రకటించడంలో అన్ని రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయని బీసీలకు కావాల్సింది రాజ్యాధికారం లో వాటా కావాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జాతీయ కోఆర్డినేటర్ రాగ్య అరుణ్, బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బురుగుపల్లి కృష్ణ యాదవ్, జిల్లా పల్లి అంజి, మద్దూరు వెంకటేష్ యాదవ్, నిరంజన్, కృష్ణా,మధు, సందీప్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులుకు శంకుస్థాపన చేసిన మంత్రి మల్లారెడ్డి

**బోడుప్పల్ ,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి. పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా పెళ్ళి 16వ డివిజన్ లోని భవాని నగర్ లో 30 లక్షలతో సి సి రోడ్డు పనులను ప్రారంభించి అనంతరం స్వచ్ఛత కార్యక్రమం లో శ్రమ ధానం చేశారు. తదుపరి 15వ డివిజన్ లోని రాజలింగం కాలనీ, మహాలక్ష్మి నగర్, సూరజ్ నగర్, టెలిఫోన్ కాలనిలో 2 కోట్ల 56 లక్షలతో సి సి రోడ్డు పనులను ప్రారంభించినారు అనంతరం 4వ డివిజన్ యందు గ్రీన్ సిటీ కాలనీ, శ్రీలక్ష్మి కాలనిలో 68 లక్షలతో సి సి రోడ్డు మరియు 3వ డివిజన్ లో RTC కాలనిలో 50 లక్షలతో సి సి రోడ్డు పనులు ప్రారంభించారు. చివరగా 2వ డివిజన్ యందు 85 లక్షలతో కనకదుర్గ కాలనిలో సి సి రోడ్డు ప్రారంభించారు. తదుపరి మిలా దున్ నబి పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల్తో కలిసి వేడుకలో పాల్గొని అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి. బిఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి , డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్ , కార్పొరేటర్లు, కొత్త చందర్ గౌడ్. కో అప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువజన విభాగం పాల్గొని విజయవంతం చేశారు.



# గ్రేట్ గాడ్ ఫెలోషిప్ మినిస్ట్రీస్ చర్చి వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

**శామీర్ పేట్,విశాలభారతి:** శామీర్ పేట్ మండలం లాల్ గడి మాలక్పేట్ గ్రామ పరిధిలోని గ్రేట్ గాడ్ ఫెలోషిప్ మినిస్ట్రీస్ చర్చి 24వ వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం అలియాబాద్ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఆలయాలను సందర్శించి మంత్రి మల్లారెడ్డి సొంత నిధులతో ప్రతి ఆలయాలకు 2 లక్షల చొప్పున 5 ఆలయాలకు పది లక్షల రూపాయలు నగదు అందజేశారు. అతి త్వరలో ఆలయాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చి పనులు రేపటి నుండే ప్రారంభిస్తామనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అలియాబాద్ సర్పంచ్ గురక కుమార్ యాదవ్, రైతుబంధు కన్వీనర్ కంఠం కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు విళా సాగరం సుదర్శన్, షామీర్పేట్ ఉపసర్పంచ్ రమేష్ యాదవ్, కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కరప్షన్, కమీషన్ అనే సిద్ధాంతాల మీద తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుంది

- తెలంగాణలో బీజేపీకి ఆదరణ పెరుగుతోంది.
- బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.



**షాద్ నగర్, విశాలభారతి:** కాంగ్రెస్ బీఆర్ఎస్ రెండూ కుటుంబపార్టీలేనని, కరప్షన్, కమీషన్ అనే సిద్ధాంతాల మీద తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని,పాలమూరు మోడీ సభ సాక్షిగా తెలంగాణలో కాషాయ జెండా ఎగురబోతుందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. పాలమూరు పర్యటనలో మోదీ ప్రసంగం తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఎంతో ఆకట్టుకుందని, ప్రధాని మోడీ తో కలిసి వేదికను మొదటిసారి పంచుకోవడం ఎంతో గొప్ప అనుభూతి మిగిల్చిందని ఆయన అన్నారు. పాలమూరు సభలో పాల్గొన్నందుకు తన జన్మధన్యమైందని మోడీ చెప్పడం ప్రజలలో మంచి స్ఫూర్తి నింపిందని అన్నారు. స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో భాగంగా 13,500 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, 2014 కన్నా ముందు 2,500 మేర జాతీయ రహదారులు ఉంటే.. బిజెపి పాలనలో తెలంగాణలో 2500 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులను నిర్మించారని, తెలంగాణలో మా ప్రభుత్వం లేకపోయినా 10 వేల కోట్లు రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఆదుకున్నాం అన్నారు. దేశంలో జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసి పసుపు రైతులను ఆదుకుంటాం అన్నారు. ములుగులో 900 కోట్ల రూపాయల ఖర్చుతో సమ్మక్క సారక్క జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు తెలంగాణ గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈసారి తెలంగాణలో బిజెపిని ప్రజలు ఆదరించాలని అన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో సమిష్టి ఐక్యతతో బిజెపి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# 'నీలం' కు మద్దతుగా పాదయాత్ర సక్సెస్..

- పాదయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- అమీన్ పూర్ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్



**పటాన్ చెరువిశాలభారతి:** 'నిలబెడదాం గెలిపిద్దాం' అనే నినాదంతో పటాన్ చెరు పట్టణం నుండి బీరంగూడ శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం వరకు నీలం మధుకు మద్దతుగా నిర్వహించిన మహా పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అమీన్ పూర్ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు. మహా పాదయాత్రలో వేలసంఖ్యలో పాల్గొన్న సబ్బండ వర్గాల ప్రజానీకానికి తాము ఋణపడి ఉంటామని అమీన్ పూర్ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, రామచంద్రపురం మైనారిటీ నాయకులు అబ్దుల్ ఖదీర్ తెలిపారు. మహా పాదయాత్ర విజయవంతమైన సందర్భంగా శనివారం వారు మాట్లాడారు. బహుజన బిడ్డ ఎమ్మెల్యే అయితేనే బహుజన వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. నీలం మధు ముదిరాజ్ అనునిత్యం ప్రజల్లో ఉంటూ తన సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, కష్టమని వచ్చిన ప్రతి ఒక్కరికి అండగా నిలబడుతున్నారని తెలిపారు.

పటాన్ చెరు నియోజకవర్గంలో బహుజనుల ఐక్యత, మహా పాదయాత్ర గ్రాండ్ సక్సెస్ కావడంతో కొందరి నేతల గుండెల్లో భయం మొదలైందని, కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. అయినా కేసులకు భయపడేది లేదని, బహుజన రాజ్యాధికారం కోసం అన్నింటినీ ఎదుర్కోని సరైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మహా పాదయాత్రకు వేలసంఖ్యలో హాజరైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో బహుజన, సబ్బండ వర్గాలు ఐక్యమత్యంతో ముందుకు కదలి బడుగుల ఆశాజ్యోతి నీలం మధు ముదిరాజ్ కి అండగా నిలబడి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేష్, కిషోర్, వీరేష్, రమేష్, వెంకట సంజయ్, రాములు, మల్లికార్జున్, శివ, ముకేష్, శివ, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్లకు గంతలు కట్టుకొని ఆశావర్కర్స్ నిరసన

- ఆశావర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.
- సిఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు.



**షాద్ నగర్,విశాలభారతి:** తమ డిమాండ్లను పట్టించుకోవాలని కళ్లకు గంతలు కట్టుకొని అంబేద్కర్ విగ్రహం ముందు నిలబడి ఆశావర్కర్స్ నిరసన తెలిపారు.ఆశావర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారంకు 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెను ఉద్దేశించి సిఐటియూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు మాట్లాడుతూ ఆశావర్కర్లకు కనీసవేతనం 18వేలకు పెంచి ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని, టిబి స్ఫూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించకూడదని, టిబి, లెప్రసీ, కంటివెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. 2021 జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 32 రకాల రిజిస్టర్ ప్రభుత్వం ప్రింట్ చేసి సప్లై చేయాలని, ప్రసూతి సెలవుల పైన సర్కులర్ వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీరి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.





# పల్లెల ప్రగతికి ప్రతీక జానకంపేట

- ఐదేళ్లలో రూ. 5 కోట్లతో గ్రామ సమగ్ర అభివృద్ధి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు(అమీన్ పూర్)విశాలభారతి:** సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి జానకంపేట గ్రామ అభివృద్ధి తార్కానమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మండల పరిధిలోని జానకంపేట గ్రామంలో 5 కోట్ల రూపాయలతో చేపట్టిన నూతన గ్రామపంచాయతీ భవనం, సిసి రోడ్లు, కుల సంఘాల భవనాలు క్రీడా ప్రాంగణం, మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు, పల్లె ప్రకృతి వనం, తదితర అభివృద్ధి పనులను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ పాండు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ చౌరస్తా నుండి గ్రామ పంచాయతీ వరకు భాజ భాజంత్రీలు, బోనాలు, కోలాటం, గజమాలతో ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ..ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. జానకంపేట లాంటి చిన్న గ్రామపంచాయతీనీ సైతం ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామంటే కేవలం సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమైందని అన్నారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు త్వరలోనే ముదిరాజ్, ఎస్సీ కులస్తుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించడంతోపాటు ఎన్నికల అనంతరం గ్రామస్తుల అవసరాల కోసం ఆధునిక వసతులతో ఫంక్షన్ హాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ దేవానందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు కృష్ణ, భాస్కర్ గౌడ్, శ్రీకాంత్, మల్లేష్, గ్రామపంచాయతీ పాలక వర్గం, గ్రామ పుర ప్రముఖులు, పాల్గొన్నారు.




# వికలాంగుల హక్కుల చట్టం పక్కగా అమలు చేయాలి

**డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్..**

**సికింద్రాబాద్,విశాల భారతి:** వికలాంగుల హక్కుల చట్టం 2016 ను తెలంగాణ రాష్ట్రంలో పక్కాగా అమలు చేయాలని డిఫరెంట్లీ ఎబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం సికింద్రాబాద్లోని హరిహర కళాభవన్ లో అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అన్ని జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రతినిధులతో కలిసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన రాష్ట్ర అధ్యక్షులు షేక్ హబీబ్ మీయా, ప్రధాన కార్యదర్శి సిహెచ్ లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన 317 జీవో ద్వారా వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ జీవోలో వికలాంగులకు మినాయింపు ఇవ్వాలని కోరారు. 40% అంగవైకల్యం ఉన్న వారికి కూడా బదిలీలలో ప్రాముఖ్యత ఇచ్చి గరిష్ట కనిష్ట సర్వీసుతో నిమిత్తం లేకుండా ప్రస్తుతం పనిచేస్తున్న ప్రాంతంలో విధులు నిర్వహించాలే తగిన చర్యలు చేపట్టాలన్నారు. వికలాంగుల ప్రమోషన్లు నాలుగు శాతం రిజర్వేషన్లు పక్కాగా అమలు అయ్యేలా చూడాలని, అడక్వసి నిబంధనను ప్రభుత్వం తొలగించాలని కోరారు. అంతేకాకుండా ఉద్యోగులకు సంవత్సరానికి అదనంగా 10 సీల్స్ ఇవ్వాలని, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో సభ్యత్వం కల్పించాలని, పై చదువులకు ఓడి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నుకోబడిన ప్రతినిధులు రాజ వర్ధన్, బండి నాగేశ్వరరావు, మల్సూర్ నాయక్, మందల ఈదయ్య, శ్రీనివాసులు, బొల్లం మహేందర్, తిరుపతయ్య, రవీందర్, శోభారాణి, సురేందర్, మహేందర్ రెడ్డి, నర్సమ్మ, వేదకుమారి, శ్రీనివాస్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# చిట్కుల్ గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

- జివిఆర్ సంస్థ సౌజన్యంతో రూ. 2 కోట్ల 76 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న చిట్కుల్ గ్రామ అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా నిధులు కేటాయిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్ చెరు మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో వివిధ కాలనీలలో 5 కోట్ల 79 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, నర్సరీలు, సామాజిక ప్లాంటేషన్, వైకుంఠధామాలు, మిషన్ భగీరథ, ఇంటింటికి మంచినీటి కనెక్షన్లు, గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లు, ట్యాంకర్లు, తదితర కార్యక్రమాలతో పాటు పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా ప్రతినెల నిధులు కేటాయిస్తూ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. చిట్కుల్ గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో ప్రభుత్వం అందించే విధుల తోపాటు జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో నిధులు కేటాయిస్తూ మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. "స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ముత్తంగి, చిట్కుల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భాగంగా ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా రహదారులను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఎంపీటీసీలు మంజుల శ్రీశైలం, మాధవి నరేందర్ రెడ్డి, ముత్తంగి సర్పంచ్ ఉపేందర్, చిట్కుల్ గ్రామ ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకుడు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మెరాజ్ ఖాన్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు ఆంజనేయులు దుర్గయ్య, భుజంగం, గౌరీ, కాలనీల అధ్యక్షులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.



# ఘనంగా విరాట్ విశ్వకర్మ యజ్ఞోత్సవం

**హైదరాబాద్,విశాల భారతి:** విరాట్ విశ్వకర్మ యజ్ఞోత్సవం మేడిపల్లిలోని పిర్జాదిగూడలో అంగరంగ వైభవంగా కనివిని ఎరుగని పద్ధతిలో ఘనంగా జరిగింది. కూరెల్లి లక్ష్మీనారాయణ చారి, సర్వే చారి, వెంకటాచారి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన యజ్ఞోత్సవ కార్యక్రమానికి మంత్రి మల్లారెడ్డి, ఫిర్జాదిగూడ మేయర్ బక్క వెంకట్రెడ్డి, సంజీవరెడ్డి, బిసి కులాల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, లాల్ కోట వెంకటాచారి, మదన్మోహన్, కృష్ణమాచారి, రాళ్ల బండి విష్ణు చారి, శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి మాట్లాడుతూ అడుగడుగున ఈ సమాజానికి విశ్వకర్మ లు సేవలందిస్తున్నామని ఆనాటి నుండి నేటి వరకు కొన్ని ప్రభుత్వాలు గుర్తించిన నేటి కూడా విశ్వబ్రాహ్మణ స్థితిగతులు మారలేదన్నారు. రాష్ట్రంలోని 25 లక్షల మంది విశ్వబ్రాహ్మణులను తెలంగాణ ప్రభుత్వాన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఇప్పటికే దేశ ప్రధాని నరేంద్ర మోడీ విశ్వబ్రాహ్మణులను గుర్తించి పథకాలు ప్రవేశ పెట్టడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆత్మగౌరవ భవనాలు నిర్మించి అన్ని వర్గాలకు ముఖ్య మంత్రి అండగా ఉన్నారని కొనియాడారు.

# గణేశుడి రెండు లడ్డూలు రూ.11 లక్షల 7 వేలు

- మొదటి లడ్డూ ప్రవీణ్ ముదిరాజ్ రూ.3.56 లక్షలకు కైవసం
- రెండో లడ్డూ మోహన్ ముదిరాజ్ రూ.7.51లక్షలకు సొంతం

**పటాన్చెరువిశాలభారతి :** పటాన్చెరు పట్టణంలోని జేపీ కాలనీలో యంగ్ లయన్స్ యూత్ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివారం సాయంత్రం గణేష్ మండపం వద్ద జరిగిన లడ్డూల ప్రసాదం వేలం పాట పోటాపోటీగా సాగింది. మొదటి లడ్డూను పటాన్చెరు పట్టణానికి చెందిన పెద్ద బోయిన ప్రవీణ్ ముదిరాజ్ రూ. 3 లక్షల 56 వేలకు, రెండో లడ్డును ముదిరాజ్ బస్తికి చెందిన నాగసాని మోహన్ ముదిరాజ్ రూ. 7 లక్షల 51 వేలకు లడ్డూను వేలం పాటలో దక్కించుకున్నారు.

లడ్డును దక్కించుకున్న వారిని యూత్ సభ్యులు సన్మానించి, లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ లయన్స్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

